లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డిటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ప్రదీప్ నగర్, దర్మపూడి వద్ద గల నోబెల్ నగర్ లో గల 150 గజాల స్థలానికి ఎండోస్మెంట్ రిజిస్ట్రేషన్ సర్వేనెంబర్ కరెక్షన్ కోసం మురళి అనే వ్యక్తి విజయనగరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసీల్దార్ శ్రీనివాసరావు ను కలవగా రూ.10వేలు లంచం డిమాండ్ చేశారనే సమాచారంతో విజయనగరం ఏ.సి.బి డి.ఎస్పి పి.రామచంద్రావు సిబ్బందితో రైడ్ చేశారు. ఈ సందర్భంగా జరిపిన సోదాలలో డిప్యూటీ తాహసిల్దార్ కే శ్రీనివాసరావు వద్ద నుంచి రూ.10వేలు ఇస్తున్న సమయంలో పట్టుపడడంతో బాధితుల నుండి మరింత సమాచారం సేకరించి విచారణ జరిపి కేసు నమోదు చేసి సమాచారాన్ని తెలియజేస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

ఇక చెప్పడం ఉండదు... చర్యలే...

కోడ్ ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలి

ఇంటింటి ప్రచారానికీ అనుమతి తప్పనిసరి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కోడ్ ఉల్లంఘనపై దృష్టిపెట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. నిర్లిప్తతను విడనాడాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడ్ అమల్లోకి వచ్చి ఇప్పటికే 72 గంటలు గడువు దాటిపోయిందని, నిబంధనలను అమలుచేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాశిల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు, ఎంసిసి బృందాలు, ఇతర ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పి దీపిక గురువారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంసిసి నిబంధనలను వివరించారు. ఎన్నికల ప్రవర్తనానియమావళిని అమలుచేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే నమోదైన కొన్ని సంఘటనలపై క్షేత్రస్థాయి అధికారులనుంచి తమకు ఇంతవరకు సమాచారం రాక పోవడం పట్ల నిలదీశారు. ఇకనుంచీ ఇలాంటి సంఘట నలపై సహించేది లేదన్నారు. ఎన్నికల నియమావళిని అమలుచేయడానికి సాధారణ అధికారులతో పాటు, పోలీసు సిబ్బందిని కూడా నియమించామని, వీరంతా పరస్పరం సమన్వయంతో, మరింత క్రియాశీలంగా వ్యవహరించాలని సూచించారు. ఎట్టిపరిస్థితిలోనూ ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకూడదని, జరిగితే తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎంసిసి, ఎన్నికలకు సంబం ధించిన అన్నిరకాల బృందాలు సంబంధిత ఆర్ఓ కిందనే పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబం ధించి సువిధ వెబ్సైట్, యాప్ల ద్వారా మాత్రమే అను మతులు జారీ చేయబడతాయని కలెక్టర్ తెలిపారు. సింగిల్ విండో విధానంలో ఆర్ఓల ద్వారా అనుమతులు జారీ చేస్తారని, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సుమారు 19 రకాల అనుమతులను జారీ చేస్తారని వివరించారు. ఎన్నికల సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు, ప్రచారం, వాహనాలు తదితర అన్నిటికీ అనుమతులు అవసరమని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి ఉండాలని స్పష్టంచేశారు. ఇళ్లలో బ్యానర్లు, స్టిక్కర్లు పెట్టా లంటే, ఆ ఇంటి యజమాని నుంచి అనుమతి ఉండాలని, ప్రచారం కోసం ప్రత్యేకంగా తయారుచేయించిన వాహనా లకు ఆర్టిఓ నుంచి ఫిట్నెస్ పత్రం ఉండాలని తెలిపారు. అలాగే లైట్లు ఉండే గ్లోసైన్ బోర్డులకు కూడా స్థానిక సంస్థల నుంచి అనుమతి ఉండాలని చెప్పారు. ప్రస్తుతం జరిగే ప్రచార ఖర్చులు పార్టీ ఖాతాలోకి వెళ్తాయని, నామినేషన్ వేసిన తరువాత చేసే ఖర్చు అభ్యర్థి ఖాతాలో లెక్కిస్తారని తెలిపారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతాయని, కొత్తగా పనులు మంజూరు కానీ, ప్రారంభం కానీ జరగకూడదని తెలిపారు. ప్రభుత్వం నుంచి జీతం, వేతనం, లేదా గౌరవ భృతి తీసుకొనే ప్రతీఒక్కరికీ నియమావళి వర్తిస్తుందని, వారు రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో, ప్రచారాల్లో పాల్గొన కూడదని కలెక్టర్ తెలిపారు. నిబంధనలను అతిక్రమించే ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలుంటాయని, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఇతర ఉద్యోగులను పూర్తిగా విధులనుంచి తొలగించడం జరుగుతందన్నారు. ఎస్పి దీపిక మాట్లాడుతూ, ఎంసిసికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే విచారణ చేయాలన్నారు. ఏమాత్రం ఉల్లంఘన జరిగినా కేసు నమోదు చేయాలని ఆదేశించారు. కేసుల నమోదుకు సంబంధించి వివిధ సెక్షన్లను వివరించారు. అనుమతులు లేని కార్యక్రమాలను, ఎంసిసి ఉల్లంఘనలను ఫొటోలు, వీడియోలు తీసి, కేసు నమోదు చేయాలని ఎస్పి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, నోడల్ ఆఫీసర్లు, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే కడుబండి ల ప్రచారం

- ఎమ్మెల్యే కడుబండితో బొత్స ఝాన్సీ

ఎస్.కోట పట్టణ సందర్శన కార్యక్రమం

- డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి పార్టీలో చేరిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వైఎస్సార్సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఎస్.కోట పట్టణ సందర్శన కార్యక్రమంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి ఎస్.కోట పట్టణ ప్రజలు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే కడుబండి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం కోలాటం నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు వెంట రాగా ప్రచార వాహనంలో వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్యే కడుబండి, ముఖ్యనాయకులు ఎస్.కోట సందర్శనకు బయలుదేరారు. ముందుగా శ్రీముత్యాలమ్మ తల్లిని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, కడుబండి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శ్రీనివాసా కాలనీ మహిళలు, వైసీపీ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

పార్టీలో చేరిన ప్రముఖ డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి..

డాక్టర్ పొట్నూరు వరలక్ష్మికి మెడలో కండువా వేసి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే కడుబండి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాసకాలనీ, మెయిన్ రోడ్డు, జీసీసీ రోడ్డు, పురసాకారి జంక్షన్, వన్ వే జంక్షన్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జై జగన్.. జై జై జగన్ నినాదాలు చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుంటామని పలు కూడళ్లలో మహిళలు, ప్రజలు వెల్లడించటం విశేషం. ఎస్.కోట పట్టణ సందర్శన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, జీసీసీ రాష్ట్ర చైర్మన్ స్వాతిరాణి, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు, డీసీసీబీ జిల్లా చైర్మన్ వేచలపు రాము నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పలు మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పిటీసీలు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలలో భాగంగా పూసపాటిరేగ మండలంలోని సిరి ఆక్వా వాటర్ బాటిల్స్ తయారీ కంపెనిలోని పనిచేస్తున్న కార్మికులకు క్షయవ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా టీబీ కార్యాలయం నుండి సూపర్ వైజర్ శ్రీనివాస్, పూసపాటిరేగ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సింహాచలం వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. క్షయావ్యాధి లక్షణాలు, చికిత్స తదితర అంశాలు వివరించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

డిప్యూటీ తహశీల్దార్ గిరిధర్

విశాలాంధ్ర-మెరకముడిదాం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని పార్టీ రాజకీయ నేతలు సహకరించాలని డిప్యూటీ తాహశీల్దార్ గిరిధర్ కోరారు. గురువారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీలు నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. నేతలను ఉద్దేశించి డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ త్వరలో జరగగనున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు సహాయ సహకారులు అవసరం అని అన్నారు. అధికారులకు పార్టీలతో సంభంధం లేదని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాజకీయాలుకు అతీతంగా సహకిరించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు టి వేణుగోపాల్ రావు, బి.నరేష్, టిడిపి నాయకులు టి సన్యాసినాయడు, కెంగువ. ధనుంజయ పాల్గొన్నారు.

పలు కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేసిన అభివృద్ధి, నాయకత్వానికి ఆకర్షితులై పలువురు వైసీపీలో చేరుతున్నారని వైసీపీ నగర అధ్యక్షుడు ఆసపు వేణు, ఫ్లోర్లీడర్ ఎస్వివి రాజేష్ అన్నారు. గురువారం 50వ డివిజన్ తెలుగుదేశం, జనసేన పార్టీల కి చెందిన 25 కుటుంబాల వారు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆశపు వేణు ,ఎస్ వివి రాజేష్ మాట్లాడుతూ వైయస్సార్ నగర్ అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కట్టుబడి ఉన్నారన్నారు. ఇప్పటికే మూడు కోట్ల రూపాయలు మేరా వివిధ అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. కాలువల నిర్మాణాలను చేపట్టి చివరి దశకు చేర్చారన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీలో విసిగి వేసారిన 25 కుటుంబాల వారు వైసిపి తీర్థం పుచ్చుకోవడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నమ్మకాన్ని ధైర్యాన్ని ఇచ్చిన కోలగట్ల వీరభద్ర స్వామి నాయకత్వాన్ని మెచ్చి తదనంతరం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 48 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కోలగట్ల గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. పలువురు వైసీపీలోకి రావడంతో పార్టీ కి మరింత బలం చేకూరినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు తోనంగి జగన్నాథ్ రెడ్డి,రఘురాం, గోపి, సలీం, కృష్ణ ,నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

"బాబు చెంతకి...బ్రహ్మణాస్త్రం" ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం పట్టణం 5వ డివిజన్ బాబామెట్ట ఏడు కోవెల ఏరియా 3, 4, 5వ లైన్లలో తెలుగుదేశం బ్రాహ్మణ కమిటీ నాయకులు గురువారం "బాబు చెంతకి...బ్రహ్మణాస్త్రం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు, బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం ఇలా అన్ని విధాలుగా బ్రాహ్మణ జాతికి తీవ్రమైన అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే శ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలన్నారు. అందుచేత సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెదేపా-జనసేన-బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు పేరిరామయ్య పంతులు, దవల వెంకటరావు, ద్వాదశి వేణు, సంబర సన్యాసిరావు ద్వారకా వాసు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు వాలంటీర్ల తొలగింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, ఆలుగుబిల్లిలో వైసీపీ నిర్వహించిన గ్రామ సందర్శన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు వాలంటీర్లు బత్తుల కృష్ణ, బోనెల మనోజ్ లను విధులు నుంచి తొలగించినట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీఓ ఏ ఏ సాంబశివరావు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

- రేషన్ డీలర్ సస్పెన్షన్..

ఆలుగుబిల్లికి చెందిన రేషన్ డీలర్ రవ్వ రాజు పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను సస్పెండ్ చేసినట్లు సహాయ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్ వెల్లడించారు.

శ్రీ లక్ష్మీ జ్యుయలర్స్ షాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ మెయిన్ రోడ్డు బజార్లో గల శ్రీ లక్ష్మీ జ్యుయిలర్స్ బంగారు షాప్ యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితురాలికి తగు న్యాయం చేయాలని. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన సత్తి జయమని అనే వృద్ధురాలు ఐదు నెలల క్రితం శ్రీ లక్ష్మీ జ్యువెలర్స్ బంగారం షాపులో 40 వేలు పెట్టి చెవిలోకి ముక్కులో కొమ్ములు కేడియం బంగారమని నమ్మికొనుగోలు చేయడం జరిగిందని. తరువాత బాధితురాలు ముక్కులో కొమ్ములు లూజుగా ఉన్నాయని వాటిని మార్చాలని అడిగితే తిరిగి నకిలీ బంగారం ఇచ్చారని స్వయానా బాధితురాలు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని. బంగారం వస్తువులు కొనేటప్పుడు వాటి పూర్తి వివరాలు రిసిప్ట్ లో పొందుపరచాలని. శ్రీ లక్ష్మీ జ్యువెలరీ యాజమాన్యం ఇలా ఎంతమందిని మోసం చేస్తున్నారో దీనిపై కస్టమ్స్ విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరారు. పలు బంగారు షాపులలో తాకట్టు పెట్టిన బంగారాన్ని బంగారం షాపు యజమానులు ఆ బంగారాన్ని సొంతం చేసుకుంటున్నారని ఆరోపించారు. అలాగే తరుగు తూకం ధరలు వినియోగదారులను బంగారం షాపు యజమానులు నిలువునా దోపిడీ కి పాల్పడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత పోలీస్, తూనికల కొలతలు శాఖల అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి శ్రీలక్ష్మి జ్యువెలర్స్ షాప్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుని మోసపోయిన వృద్ధురాలికి న్యాయం చేయాలని, లేనిచో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు వైబాబ్జి, పి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసాం

మంత్రి బొత్స

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలంలో గల గొల్లలవలస పంచాయతీ పరిధిలో గల రాచపేట గ్రామంలో ఎన్నికల్లో భాగంగా మంత్రి బొత్స సత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా కార్యాకర్తలు ఉద్దేసించి ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ కులమతాలకు తీతంగా అన్ని సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందేటట్లుగా, సచివాలయల ద్వారా ప్రజల వద్దకే పాలన అందించడం జరిగింది అని ఈ కార్యక్రమాలు అన్నీ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసారు కావున మరలా రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని, అలాగే విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్కు చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా నాకు తమ అమూల్యమైన ఓటును అన్ని విధాలుగా ఆలోచించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వేయాలని ప్రజలను ఉద్దేశించి ఆయన తెలియపరచడం జరిగింది. విజయనగరం పార్లమెంటు సభ్యులందరూ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు ఏనాడైనా ఇచ్చారా అని అడిగారు, కావున టిడిపి ప్రభుత్వం కల్లబొళ్ళు మాటలు చెబుతారు కానీ ఆ మాటలు వినొద్దు మరల సంక్షేమ పథకాలు అన్ని రావాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి ఆయన మరలా ముఖ్యమంత్రి అవ్వాలికాబట్టి తమ ఓటును వైయస్సార్ పార్టీకి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రజలను ఉద్దేశించి తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయి. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి వలన రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు కాబట్టి తమ పవిత్రమైన ఓటును ప్రతి ఒక్క వాటర్ ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల వెంకట్రావు, శిరువూరి వెంకటరమణ రాజు, తాడ్డె వేణుగోపాలరావు, బూర్లే నరేష్ సర్పంచ్ బూరడా గోవిందా ఎంపీటీసీ వాళ్లే శంకర్ సర్పంచులు, ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

శాటిలైట్ తయారీకి సాంకేతిక సహకారం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: శాటిలైట్ తయారీకి విద్యార్థులు ముందుకు వస్తే తన వంతు సాంకేతిక సహకారం అందిస్తానని అహ్మదాబాద్ లోని ఫిజికల్ రీసెర్చ్ లేబొరేటరీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ కరణం దుర్గాప్రసాద్ భరోసాఇచ్చారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన-మిషన్ టు దిమూన్-సాంకేతికత, అవకా శాలు, సవాళ్లు-అనే అంశంపై ఆయన అతిథి ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజికల్ రీసెర్చ్ లేబొరేటరీలో ఇంటర్న్ షిప్, ప్రాజెక్టులు, ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. చంద్రుని ఉపరితల వాతావరణంలో వివిధ ఉష్ణోగ్రతల మార్పులు కనగొనేందుకు ఉపకరించే పరికరాన్ని కనుగొనడంలో ఆయన కీలక పాత్ర పోషించిన విషయం విదితమే. డాక్టర్ దుర్గాప్రసాద్ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంతకుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐక్యూఎసి డీన్ డాక్టర్ పిఎస్వీ రమణారావు, డీన్ డాక్టర్ నస్నీదయాల్, ఎఫ్.సి.ఇ. విభాగాధిపతి జోగినాయుడు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీలో 150 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర- గజపతినగరం: గజపతి నగరంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో దత్తిరాజేరు మండలం షికారు గంజి గ్రామానికి చెందిన 150 కుటుంబాలు గ్రామ సర్పంచ్ సుంకర వెంకటరమణ చెల్లూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య సమక్షంలో వైసిపి పార్టీ తీర్థంపుచ్చుకున్నారు వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు

సీతం గర్ల్స్ హాస్టల్ లో ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'పాస్వర్డ్ టు హ్యాపీనెస్' అనే అంశంపై ఒక ప్రత్యేక (జస్ట్ ఎ మినిట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కలశాల డైరక్టర్ మజ్జి శశి భూషణరావును హాస్టల్ విద్యార్థులు వారు తయారు చేసిన ఒరిగామి, జ్యూట్ ఆధారిత వస్తువులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో శశి భూషణ రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ జీవితంలో ఆనందంగా ఉండటం ఎంత ముఖ్యమో గ్రహించి, ఆ దిశగా ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి మార్చి 20న ఆనంద దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆనందానికి ఒకే మార్గం లేదని,మనలో ప్రతి ఒక్కరూ వివిధ మార్గాల్లో సంతోషంగా ఉండటానికి మార్గాన్ని ఎంచుకావాలన్నారు.అలాగేతమ ఆనందాన్ని ఇతరులతో పంచుకోండి. అది ఎంత చిన్నదైన సరే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఏదైనా సంతోషకర విషయాన్ని తెలియజేయండి. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోండి, ప్రోత్సహించుకోండి. ఇలా సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించండి. ఎవరికైన పుట్టినరోజు, పెళ్లి రోజు ఉంటే వారికి శుభాకాంక్షలు తెలియజేయండి. మీరు చేసే చిన్న ఆత్మీయ పలకరింపు లేదా ఒక మెసేజ్ ఇంకొకరి మొఖంలో చిరునవ్వుని వెలిగించవచ్చు అని పేర్కొన్నారు. జస్ట్ ఏ మినిట్ కార్యక్రమంలో లో పాల్గొన్న వారికి లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి,చీఫ్ వార్డెన్ కెప్టెన్ సత్య వేణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమానికి వైసీపీ పెద్దపీట

ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలంలోని రామలింగపురం, పుర్రెయవలస గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంత్రి బొత్స సత్యనారాయణ, విజయనగరం పార్లమెంట్ సభ్యులు, విజయనగరం (లోక్సభ) వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. గురువారం చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం రామలింగపురం, పుర్రెయవలస గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వీరు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మళ్లీ మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేసింది అన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని అభివృద్ధిలో ముందుకు నడిచామన్నారు. ప్రతిపక్ష టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పచ్చ చొక్కాల వారికే జన్మభూమి కమిటీల ద్వారా పథకాలను మంజూరు చేసి ప్రజల వద్ద డబ్బులు దోచుకునేవారన్నారు. అధికారం లో ఉన్నప్పుడు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాటుపడి ఈరోజు తగుతున్నమ్మ అని గ్రామాలకు వస్తారని వారిని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొత్స సందీప్, చీపురుపల్లి నియోజకవర్గ పార్టీ నాయ కులు ఇప్పిలి వెంకట నర్సమ్మ, ఇప్పిలి నారాయణమ్మ, ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనువాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, కె.కృష్ణనాయుడు, అన్నంనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీతంలో బ్లడ్ స్టెమ్సెల్ దానం, హెచ్ఎల్ఏ టైపింగ్ డ్రైవ్పై ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ధాత్రి సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ స్టెమ్సెల్(రక్తమూల కణం) దానం, హెచ్ఎల్ఏ టైపింగ్ డ్రైవ్పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా ధాత్రి సంస్థకు చెందిన ఎమ్.సూర్యనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ రక్తదాత రోగికి వ్యాక్సిన్ లాంటివాడని, లాలాజల దానం మాత్రమే తీసు కోవాలని, ఏ రోగికైనా డి.ఎన్.ఎ పరీక్ష సమయంలో అది ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థుల నుండి సుమారుగా 400 నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించినందుకు ఆయన సీతం యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శిభూషణ్రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎస్.సతీష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్ల తమ్మి రాజుపేట లో రసవత్తరంగా వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలం గుర్ల తమ్మిరాజు పేట లో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా జరుగుచున్న మండల స్థాయి వాలీబాల్ పోటీలు చాలా రసవత్తరంగా జరుగుతున్నాయని పోటీల కన్వీనర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు ఈ పోటీలను గుర్ల తమ్మిరాజు పేట కు చెందిన అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చొక్కాకు సన్యాసినాయుడు, కొండమ్మ దంపతులు లాంచన ప్రాయంగా ప్రారంభించారు, ఈ పోటీల్లో మండలం మొత్తంనుండి 16 టీములు పాల్గొన్నట్లు శ్రీరాములు తెలిపారు. గురువారం సాయంత్రం మూడు గంటల నుండి జిల్లా స్థాయి మహిళల కబడ్డీ పోటీలు రాష్ట్రస్థాయిలో పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీలు హెూరాహోరిగా తలపడ్డాయి. కబడ్డీ పోటీలు అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చొక్కాకు సన్యాసినాయుడు కొండమ్మ దంపతుల సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీరాములు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM

E.P. No: 39/2023, FDIA No: 516/2018, O.S. NO: 246/2014

Between :-
Sri.G.CH.Hanumantha Rao ..D.H.R
And:-
Sri. R.Ramu .....J.D.R

SUBSTITUDE NOTICE TO THE JUDGMENT-DEBTOR

TO,
Routhu Ramu, S/o Satyam, R/o D.NO:1-80, Rachapeta Village, Gotandi Post., Merakamudidam Mandal, Vizianagaram district.

Please take notice that the above numbered E.P is filed by the D.H.R for sale of the E.P schedule mentioned property and the said E.P is stands posted to **08-04-2024** for your appearance and you are here by ordered to appear before the Court on **08-04-2024 at 10-30 AM** in person or through an advocate or else the matter will be decided in your absence by the Honourable Court.

(BY THE ORDER OF THE COURT)

VARRI DEMUDU BABU
Advocate for D.H.R,
Vizianagaram,
Cell: 9440237075

సాదాసీదాగా మండల సమావేశం

విశాలాంధ్ర-జామి: మండలపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా నిర్వహిం చారు. ఎంపిపి ఎస్.అరుణ అధ్యక్షతన నిర్వహిం చిన ఈసమావేశంలో అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా ఎంపిడివో తిరుమలరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులలో ఉన్నందున అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేయడం జరగదని అన్నారు. అలాగే గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలును ఆయా సచివాలయాల సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రజా ప్రతినిధులు ఈఎన్నికల నిర్వహణలో పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ప్రధాన సమస్యలపై నేరుగా అధికారులకు తెలియజేయవచ్చన్నారు. ఈసమావేశంలో వైస్‌ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పరిపాలనా రాజధాని కావాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయండి

- విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి పిలుపు

- బొడ్డవర పెద్ద సాంబరాజు ఆధ్వర్యంలో 400మంది బొత్స ఝాన్సీ లక్ష్మి చేతులమీదుగా వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విశాఖ పరిపాలనా రాజధాని కావాలన్నా.. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందాలన్నా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరికల కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ నా పుట్టిల్లు విశాఖ అయితే..మెట్టినిల్లు విజయ నగరం. మంత్రి బొత్స సత్యనారాయణ ఇల్లాలుగా అందరికీ సూపరిచితురాలిని. ఇక ఎన్నికలు వచ్చినప్పుడు పలకరించి వెళ్లిపోయే మనస్తత్వం మాది కాదు. అందరినీ ఆదుకునే సద్బుద్ధి మాది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్న పథకాలతో పాటు ఆరోగ్య శ్రీ, నాడు-నేడు, అమ్మ ఒడి, 108, 104 ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసాం. ఇలా ఏ రాష్ట్రంలోను ఇన్ని పథకాలను అమలు చేసింది లేదు. కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఒక పక్క సంక్షేమ పథకాలు.. మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. తండ్రికి తగ్గ తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం విశ్వనగరం చేయాలన్నా, వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక నిజాయితీ పరుడైన ఎమ్మెల్యే కడుబండిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక నేను మీ అందరిలో ఒకరిగా.. జెడ్పి చైర్మన్ గా, విజయనగరం, బొబ్బిలి ఎంపీగా ఈ ప్రాంత అభివృద్ధిలో పాలుపంచుకున్నాను. ఇక మంత్రి బొత్స గురించి మీ అందరికీ తెలుసు. కష్టాల్లో ఉన్న అందరినీ ఆదుకున్న కుటుంబం నుండి వచ్చాను. నాకు మీరందరూ మద్దతివ్వండి..మీ అందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారు, ఎమ్మెల్యే కడుబండి తదితరులు

ఎంపీ అభ్యర్థి బొత్సఝాన్సీ నేతృత్వంలో భారీగా చేరికలు

బొడ్డవర, పరిసర గిరిజన ప్రాంతాల పెద్ద సాంబరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజనులు, నాలుగు గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు పార్టీలో చేరడం మాకు కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. అలాగే గతంలో నేను బొబ్బిలి ఎంపీగా పోటీ చేసిన సమయంలో కూడా మాజీ సర్పంచ్ సాంబరాజు మంచి సహకారం అందించి నా గెలుపులో కీలకపాత్ర పోషించార న్నారు. పరిపాలన రాజ ధానిగా విశాఖ అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని గెలిపిం చుకోవాలని పిలుపు నిచ్చారు. ఇక ఎస్.కోట ఎమ్మెల్యేగా గెలిచి టంగుటూరి ప్రకాశం పంతులు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసి ఈ ప్రాంత ఖ్యాతిని ఇనుమడింప జేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని ఎంపీగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం పూర్తి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సాంబరాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన గిరిజనులు, నాలుగు గ్రామాల ప్రజలకు స్వాగతం పలికారు. అందరికీ అందుబాటులో ఉండి మీ వెన్నంటే ఉంటానని స్పష్టం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని, ఎన్నికలు ముగిసేవరకు నాయకులు, కార్యకర్తలు అలుపెరు గని సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, జీసీసీ చైర్మన్ స్వాతిరాణి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పిటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

వైసీపీ నాయకుల ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి మాజీ జెడ్పిటిసి వరహాలనాయుడు నివాసంలో ధీరా ఫౌండేషన్ అధినేత, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ బొత్స సందీప్ చీపురుపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు మీసాల వరహాలనాయుడు, మాజీ సర్పంచ్ మీసాల సరోజిని దంపతు లతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోడసింగి సత్యం గౌడ్ సురేషు కందుల కృష్ణ సతివాడ ఆదికృష్ణ మీసాల ఆనందరావు, మీసాల బాలు రుబ్బి, చిన్ని వరహాలనాయుడు, యువసేన సభ్యులు, అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారిని శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, ముఖ్యమంత్రి అవ్వాలని ఆ వెంకటేశ్వ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని స్థానిక విలేకరులతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్.నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, సత్తిబాబు రాజు, యూనిట్ ఇంచార్జ్ సూరి అప్పారావు, బోనంగి జ్యోతి, ఆడారి కృపారావు, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజ్, ఉపాధ్యక్షులు గొర్రిపోటు రోహిణి కుమార్, మహిళలు పాల్గొన్నారు.

పోలిపల్లి అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాం లో వెలిసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 98వ జాతర మహోత్సవ సందర్భంగా ఈనెల 17,18,19 తేదీలలో యాత్ర జరిగినది ఈ మూడు రోజులు అమ్మవారి హుండీ, టికెట్లు, ప్రసాదం ఆదాయం గత సంవత్సరం 19,21,158 రూపాయల ఆదాయం రాగా. ఈ సంవత్సరం19,88,112 రూపాయల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 67,554 ఎక్కువ ఆదాయం వచ్చింది అని బీవి. మాధవరావు తెలిపారు. సి.ఎఫ్.ఓ బి వి ఎస్ ఎస్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ, ఆలయ అనువంశిక ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, ఆలయ ఈవో బీవీ మాధవరావు, శ్రీకాకుళం వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఈవో పి.శ్యామలరావు, నవదుర్గ ఆలయ ఈవో టి. శివ కేశవరావు, సలాది తులసీదాసు మాస్టర్, వెంపల లక్ష్మణరావు, దేవిరెడ్డి రామారావు, గంది గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాల దిద్దే కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి

ఎస్టియు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రానున్న పదవ తరగతి ప్రశ్నా పత్రాల దిద్దే కేంద్రాల వద్ద పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కె జోగారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అమర్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్ష పేపర్లు దిద్దే కేంద్రాల వద్ద ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎయిర్ కూలర్లను ఏర్పాటు చేయాలన్నారు. మంచి నీటి సౌకర్యం కల్పించి సరైన విద్యుత్ సౌకర్యం కలిగించేలా చూడాలన్నారు. అనారోగ్యం పాలైన ఉపాధ్యాయులకు ఈ పేపర్లు దిద్దేందుకు విధులు వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పాడ సూరిబాబు, నాయకులు ఎం మురళి, రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి రాంబాబు, వివిధ మండలాలఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడాల రమణ, తాతారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

లీగల్ మెట్రాలజీ శాఖ ప్రత్యేక దాడులు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ విజయవాడ వారి ఆదేశాలు మరియు జాయింట్ కంట్రోలర్ జి. రాజేష్ కుమార్ సూచనలు మేరకు రాష్ట్ర వ్యాప్త దాడులు ల్లో భాగంగా విజయనగరం జోన్ లీగల్ మెట్రాలజీ అధికారులు డిప్యూటీ కంట్రోలర్ బి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి రాజాం, చీపురుపల్లి లో కమిషన్ ఏజెంట్లు, రైతు బజార్లు, సంతలు, పండ్లు/కూరగాయలు, యం.యల్. యస్ పాయింట్లు మరియు ఇతర వ్యాపార సంస్థలపై ప్రత్యేక దాడులు నిర్వహించి 14 కేసులు నమోదు చేశారు. దాడుల్లో అసిస్టెంట్ కంట్రోలర్ పి.వి. రంగారెడ్డి, ఇన్స్పెక్టర్స్ యం. దామోదర నాయుడు, ఏ. బలరామ కృష్ణ మరియు టెక్నికల్ అసిస్టెంట్ బి. సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతీ కుటుంభానికి మంచి జరిగిందని నమ్మితే మరల ఆదరించండి : మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-గుర్ల : ప్రతీ కుటుంభానికి మంచి జరిగింది అని నమ్మితే మళ్ళీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా,ఇక్కడ నన్ను ఎమ్ ఎల్ ఏ గా, బెళ్ళాన చంద్ర శేకర్ ను ఎమ్ పి గా గెలిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పిలిపునిచ్చారు.మండలంలోని ఎస్, ఎస్ ,ఆర్ పేట గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందన్నారు. ఎన్నికల ముందు ఎన్నో కూటములు వచ్చి హామీలు ఇస్తారని వాటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. వైసీపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే మరింత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు.ప్రతి గ్రామంలో అన్ని ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు అందించేలా జగన్మోహన్ రెడ్డి పాలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సచివాలయం, గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో అన్ని ప్రభుత్వ శాఖల సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రిదే నన్నారు. ఈ నియోజక వర్గం ప్రజలు డబ్బులు ఇస్తే లొంగి పోతారట అని ప్రచారం జరుగుతుందని ఆ మాటను ఇక్కడ ప్రజలు తిప్పి కొడతారని తెలిపారు.ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా అభివృద్ధికే పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు.జిల్లా పరిషత్ ఛైర్మెన్ చిన్న శ్రీను మాట్లడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యాని అన్నారు.అభివృద్ధి చేసి చూపించిన మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరలా సిఎం చేయడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసి నాయుడు,రాష్ట్ర కార్యదర్శి కే.వీ. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు జే సి ఎస్ మండల కన్వీనర్లులు బంగారునాయుడు, మధుసూదన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి టిడిపి ఎంతో కృషి

తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: మహిళలు ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసిందని తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు, నియోజక వర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం 30, 31వ డివిజన్ లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశము" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీ లు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి వివరించారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు కంది శమంతకమణి, పద్మలత, రౌతు పద్మ, చింతల వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ కవితా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎ.కృష్ణారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వం భావోద్వేగాలు, భావాలతో నిండి ఉందని , ఇది అనుకరణ కళ" అని అన్నారు. మానవ జీవితంలో కవిత్వానికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. సరోజినీ నాయుడు, రవీంద్రనాథ్ ఠాగూర్ కవితల నుండి కొన్ని ప్రసిద్ధ పంక్తులను ఉటంకించారు.కవిత్వం అన్ని యుగాలకు సంబంధించినదని, అది అజరామరమన్నారు.మన జీవితంలోని సమస్యలను పరిష్కరించేందుకు కవిత్వం చదవాలని విద్యార్థులకు సూచించారు. కవిత్వంలో నిధి దాగి ఉందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్.మజ్జి శశి భూషణరావు కవితల యొక్క ప్రాముఖ్యత ను ,జీవితం లో వాటి అవసరాన్ని వివరించారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి మాట్లాడుతూ కవిత్వంలోని ఆనందాన్ని ఆస్వాదించడానికి పద్యాలు చదవడం ప్రారంభించాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు పద్యాల్లోని కొన్ని పంక్తులను ఆయన ఉటంకించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత , గురజాడ అప్పారావు ని స్మరించుకున్నారు. విద్యార్థులను కవితలు రాసేలా ప్రోత్సహించారు. ప్రపంచ కవితా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిని సీతం యాజమాన్యం సత్కరించింది.ఈ కార్యక్రమంలో ప్రథమ సంవత్సరం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ లో ఆశీల వేలం పాట ఖరారు

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి డైలీ మార్కెట్ ఆశీల్ల వేలం పాట ఎట్టకేలకు ఖరారైంది. ఫిబ్రవరి నెల నుంచి వరుసగా ఏడుసార్లు వేలం పాట నిర్వహించినా పాటదారులెవ్వరూ పాల్గొనలేదు. దీంతో కమీషనర్ రామప్పలనాయుడు సీల్డ్ టెండర్లు పిలిచారు. అయిదుగురు సీల్డ్ టెండర్లు దాఖలు చేసారు. వారిలో సారధి గ్రామానికి చెందిన టంకాల దిలీప్ కుమార్ రూ. 29.91 లక్షలకు టెండరు దాఖలు చేసారు. దీనికి 18% జీఎస్టి అదనం. దీనిని కమీషనర్ కౌన్సిల్ కు పంపించారు. స్పెషలాఫీసర్, చీపురపల్లి ఆర్డీవో ఆధ్వర్యంలోని కౌన్సిల్ దీనికి ఆమోదం తెలిపిందని కమీషనర్ చెప్పారు. దీంతో ఆశీల్ల వసూళ్లపై ఉన్న ఉత్కంఠకు తెరపడింది. కమీషనర్ ముందుచూపు గత ఏడాది రూ. 34.50 లక్షలకు వేలం పాట ఖరారైంది. వేలం పాట సమయంలో జీఎస్టి అనే ప్రస్తావన రాకపోవడంతో ఆ విషయం చర్చకు రాలేదు. భవిష్యత్లో జీఎస్టి మున్సిపాలిటీకి డిమాండ్ నోటీసు పంపిస్తే, ఆ మొత్తాన్ని మున్సిపాలిటీ చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇది ఒక సమస్యగా మారే ప్రమాదం లేకపోలేదు. దీనిని కమీషనర్ రామప్పలనాయుడు ఆలోచన చేసి, భవిష్యత్లో ఎటువంటి సమస్య తలెత్తకూడదనే ఆలోచనతే ముందుగానే జీఎస్టి అంశాన్ని ఆశీల్ల గెజిట్ మార్గదర్శకాల్లోనే ఓ అంశంగా చేర్పించారు. ఆ విధంగానే జీఎస్టి అదనంగా పేర్కొంటూ గెజిట్ తయారైంది. ఇప్పుడు ఖరారైన వేలం పాటలో పాట మొత్తం, జీఎస్టి వేర్వేరుగా ఉన్నందున ఎవ్వరికీ, ఎటువంటి సమస్య వచ్చే అవకాశమే లేదు అని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు.

టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సమావేశం

విశాలాంధ్ర -గజపతినగరం: మండలంలోని గంగ చోళ పెంట గ్రామంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ గజపతినగరం మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలోని టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు గజపతినగరం టిడిపి మండల అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు అధ్యక్షతన జరిగింది ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ ఏకతాటిపై పార్టీ పిలుపుమేరకు గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు కో కన్వీనర్ దుర్గాప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు ఎమ్మెల్సీ బొబ్బిలి చిరంజీవులు మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి నాయకులు జి గోవిందరావు వివి ప్రదీప్ కుమార్ మిత్తిరెడ్డి వెంకటరమణ అరుణ మజ్జి గోవింద జనసేన పిఎసి సభ్యులు పడాల అరుణ మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు ఆదాడ మోహనరావు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో భవిష్యత్ లేని యువత

విశాలాంధ్ర-వంగర: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని రాజాం తెలుగు దేశం పార్టీ బీసీసెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ తీవ్ర విమర్శలు గుప్పించారు.బుధవారం ఆమె విలేఖర్లతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంముఖ్యంగా యువతకు భవిష్యత్ లేకుండా చేశారని ఆమె మండిపడ్డారు.భవితలేని యువతగా తయారు చేశారని ధ్వజమెత్తారు.రాష్ట్రానికి పరిశ్రమలు రాక,ఉపాధి లేక ఆంధ్ర యువత విలవిలలాడి పోయారని అవేదనవ్యక్తం చేశారు.ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అధికారంలో కి వచ్చిముఖ్యమంత్రిగా వస్తేనేమళ్లీ యువత, మహిళలకు, పేద,బడుగు,బలహీన వర్గాల వారికి మంచి రోజులు వస్తాయన్నారు.రాష్ట్రంలో బిజెపీ, జనసేన కూటమితో వైసీపీప్రభుత్వంకనుమరుగవుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ కనిపించదని ఆమె అన్నారు. వైసీపీ కి ఆర్థిక నిర్వహణ చేతకాక ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టేసారనివిమర్షలు గుప్పించారు.రాష్ట్రంలో ఇటీవల వరకూఅసమర్థ పాలన రాష్ట్రంలో నెలకొందన్నారు. భావితరాల భవిష్యత్తు, యువతీ యువకుల భవిష్యత్తు బాగుపడాలంటే అది ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమన్నారు.ఎన్డీయే కూటమి అధికారంలోకివచ్చిన వెంటనే జగన్ రద్దుచేసి 100 సంక్షేమ పథకాలను చంద్రబాబు పునరుద్ధరిస్తారని అన్నారు. త్రిశూలవ్యూహం ఏపీకి ఎందుకు అనివార్యం? వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దోపిడీ, దౌర్జన్యం, దగా, దుర్మార్గం తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించారని ధ్వజ మెత్తారు. లోకేష్ పాదయాత్రలో రాళ్ళ దాడి చేయించారనీ, కార్యకర్తలని దారుణంగా చంపించారని మండిపడ్డారు. పోలీసులని అడ్డుపెట్టుకొని విచ్చలవిడిగా ప్రవర్తించారని, రాజధాని రైతులని హింసించారని మండిపడ్డారు.

పోషకాహారంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాజాం: బాలింతలు గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలని రాజాం ఐసిడిఎస్ పిఓ కనక దుర్గ, సూపర్వైజర్ ప్రసన్న, పొగిరి వైద్యాధికారి భార్గవి తెలిపారు, మండలంలోని పొగిరి లో పోషకాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పోషకాహారం పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది తదరులు పాల్గొన్నారు.

గజపతినగరం దత్తిరాజేరు మండలాల వైసిపి విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రతి కార్యకర్త నాయకులు సైనికుల్లా పనిచేయాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం గజపతి నగరంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో గజపతి నగరం దత్తిరాజేరు మండలాల సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. మరలా ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రిగా జగన్ ను ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా, బెల్లాన చంద్రశేఖర్ లకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు సీనియర్ నాయకులు నారాయణ మూర్తిరాజు, ప్రభూజి ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, గజపతినగరం దత్తిరాజేరు జడ్పిటిసిలు గారతాడు, రౌతు రాజేశ్వరి, ఎంపీపీలు గేదెల సింహాద్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మంత్రి అప్పలనాయుడు , వైసీపీ నాయకులు మండల సురేష్ బెల్లాన త్రినాధరావు కరణం ఆదినారాయణ సామంతుల పైడిరాజు రెడ్డి పద్మావతి, జెసిఎస్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిలు రెండు మండలాల సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా మాతృ మరణాలు, శిశు మరణాలపై సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా మాతృ మరణాలు, శిశు మరణాలు సమీక్ష ఉప కమిటీ చైర్మన్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన డిసెంబర్,23 నుండి ఫిబ్రవరి, 24 వరకు జిల్లా సంభవించిన 3 మాతృ మరణాలు 6/37 శిశు మరణాలపై జిల్లా మాతృ మరణాలు, శిశు మరణాలు సమీక్ష ఉప కమిటీ నందు సమీక్షించడం జరిగినది. ఈ సమీక్ష నందు క్షేత్ర స్థాయిలో సిబ్బంది పర్యవేక్షక సిబ్బంది హై రిస్క్ గర్భిణి కేసులు గుర్తించిన నాటి నుండి అనుగమన సేవలు అందించాలని, హై రిస్క్ కేసులు పొందుతున్న సేవలపై నిఘా నిరంతరం ఉంచాలని, అదేవిధంగా శిశు మరణాలను తగ్గించే విధంగా గర్భిణి దశ నుండే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించిరి.ఈ సమీక్ష నందు డా.గౌరీ శంకర్, డి.సి.హెచ్. ఎస్., డా. అరుణ శుభశ్రీ, ప్రొఫె.సర్ & హెచ్.ఓ.డి., జి.ఎం.సి., డా.ఆర్. అచ్యుతకుమారి, డి.ఐ.ఓ., డా.ఆర్. సుజాతదేవి, అసోషియేట్ ప్రొఫెసర్ అఫ్ పీడియాట్రిషియన్, డా. సత్యనారాయణ, అసోషియేట్ ప్రొఫెసర్ అఫ్ అనస్తేషియ, శ్రీమతి జి.ప్రసన్న, సిడిపిఓ, డా.పి.స్వాతి అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ పెథాలజీ, డా.ఏ.కృష్ణ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ పీడియాట్రిషియన్, డా. జి.శశిభూషణరావు, సీహెచ్‌సీ, బొబ్బిలి, డా.ఎస్.సూర్యనారాయణ, డెప్యూటీ డిఎంహెచ్ఓ, ఎం.సత్యవతి, డిపిహెచ్ఎన్ఓ, వి.చిన్నతల్లి, డెమో, పి. రత్నకుమారి, హెచ్.ఇ.ఇ.ఓ., మరియు వివిధ పి.హెచ్.సి.ల వైద్యాధికారులు, ఇతర పారా మెడికల్ సిబ్బంది హాజరయ్యారు.